# ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

శనివారం। 30। ఆగస్టు। 2025 పేజీలు 6


జాతీయ పురస్కారానికి

## గంగా తరంగాలు



మోర్తాడ్ ఆగస్టు 29(ప్రజా జ్యోతి) మోర్తాడ్ గ్రామానికి చెందిన ప్రముఖ కవయిత్రి గంగ జమున రచించిన గంగా తరంగాలు పుస్తకం జాతీయ పురస్కారానికి ఎంపికైంది. గిడుగు రామమూర్తి పంతులు ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో గిడుగు జాతీయ పురస్కారానికి ఎంపిక చేశారని గంగాజమున తెలిపింది. ఆగస్టు 31న హైదరాబాద్ లో రవీంద్ర భారతిలో జరిగే గిడుగు జయంతి వేడుకల్లో గంగాజమునకు గిడుగు జాతీయ పురస్కారం అందివ్వనున్నారు. ఇందులో భాగంగానే గిడుగు రామమూర్తి పంతులు ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి కళారత్న డా.బిక్కి కృష్ణ ఆహ్వానం పంపినట్లు కవయిత్రి గంగా జమున తెలిపారు.



2

## రామారెడ్డి 48 గంటలు జలదిగ్బంధం



### 3,680 ఎకరాలలో పంట నష్టం

సిరికొండ: ఆగస్టు, 29 (ప్రజా జ్యోతి): సిరికొండ మండలంలో గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు మండలంలోని 14 గ్రామాల్లో పంట నష్టం జరిగినది. సుమారుగా వరి 3540 ఎకరాలు మొక్కజొన్న 100 ఎకరాలు, సోయా 4 ఎకరాలు గా శుక్రవారం మండల ప్రాథమిక గ్రామాల వారిగా నష్టం వాటిల్లిన పంటను సందర్శించి నివేదిక పై అధికారులైన జిల్లా కార్యాలయానికి నివేదికను అందించామని సిరికొండ వ్యవసాయ అధికారి టి నర్సయ్య తెలిపారు.



### కర్కోడు చెరువుకు గండి

సిరికొండ: ఆగస్టు, 29 (ప్రజా జ్యోతి) : సిరికొండ మండలంలో రెండు రోజులు కురిసిన భారీ వర్షాలకు శుక్రవారం ఉదయం కర్కోడి చెరువుకు గండిపడి కట్ట తెగిపోయింది. దొండ్ల వాగు ఉదృతంగా ప్రవహించి కర్కోడి చెరువులో నీటి వృద్ధితి ఎక్కువై, అలుగు కట్ట ఎత్తు కావడంతో చెరువులు నీళ్లు ఎక్కువ అవడంతో కట్ట తెగిపోయిందని ఆకట్టుదారులు ఆరోపిస్తున్నారు. ఇరిగేషన్ ఏఈ పవన్ క్షేత్రస్థాయిలో పరిశీలించి వారం తర్వాత చేయిస్తానని రైతులకు హామీ ఇచ్చారు. నీళ్ల ఉదృతి ఎక్కువ ఉన్నందున పోవడానికి ఇబ్బందిగా ఉంది నీళ్ల వృద్ధి తగ్గిన తర్వాత చేయిస్తానని అలాగే పై అధికారులకు నివేదిక పంపిస్తున్నానని తెలిపారు.



## ఎల్లారెడ్డికి ప్రత్యేక ప్యాకేజీ

### ఆ దిశగా ప్రభుత్వాన్ని కోరుతా : ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు

3

### భిక్కనూరులో దెబ్బతిన్న రోడ్ల పరిశీలన



3

### యూరియా కోసం రాస్తారోకో

4



# రామారెడ్డి 48 గంటలు జలదిగ్బంధం

- ప్రజల శ్రేయస్సు కోసం బారికేడ్లు ఏర్పాటు
- నిరాశ్రయులకు ఆహారం అందజేత
- శిథిలావస్థ గృహాల పరిశీలన
- ముందస్తు భద్రత తో విద్యుత్ శాఖ
- రెవెన్యూ, ఎంపీడీవో, విద్యుత్ శాఖ, పోలీస్ శాఖ,
- ఇతర శాఖల అనుసంధానం




రామారెడ్డి ఆగస్టు 29 (ప్రజా జ్యోతి): రామారెడ్డి మండల కేంద్రంలో భారీ నుండి అతి భారీగా కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షాలకు చెరువులు కుంటలు జలమయమై పొంగిపొర్లుతున్నాయి. అదేవిధంగా వాగులు వంకలు నీళ్లతో పొంగిపొర్లుతూ పంట పొలాలు నీట మునిగాయి, ఇసుక తిట్టలతో పంట పొలాలు బీటలుగా మారిన వైనం, రామారెడ్డి గ్రామానికి సంబంధించిన ప్రధాన రహదారి కామారెడ్డి వెళ్లే దారి గత రెండు రోజుల నుండి మూసివేత, చుట్టుపక్కల వేరే గ్రామాల నుండి జిల్లా కేంద్రానికి వెళ్లే వారికి ఎలాంటి ప్రత్యామ్నాయ రోడ్లు బాగు లేక ప్రజలు నానా అవస్థలు పడుతున్న వైనం. అదేవిధంగా భారీ వర్షానికి పాక్షికంగా, మరికొన్ని నిరుపయోగంగా కూలిపోయిన నివాస గృహాలు, వాటిని పర్యవేక్షిస్తున్న అధికార యంత్రాంగం, జలదిగ్బంధంలో ఇరుక్కోకుండా ప్రజలను కాపాడడానికి పహార కాస్తున్న పోలీస్ సిబ్బంది. ఇంతకీ అకాల వర్షానికి కూలిపోయిన గృహాలకు నష్టపరిహారం అంతేనా...? అదేవిధంగా నీట మునిగిన వరి పొలాలకు పంట నష్ట పరిహారం వ్యవసాయ శాఖ అంచనా వేస్తుందా..? రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇస్తుందా లేదా అని బాధితులు వేచి చూస్తున్నారు. ముఖ్యంగా నిర్వాసితులైన కుటుంబాలు వసతి గృహాలలో ఆశ్రయం పొందుతున్నారు. వారికి రెవెన్యూ, ఎంపీడీవో, అధికారులు శానిటేషన్, మంచినీరు, బట్టలు, నిత్యవసర సరుకులు, భోజన సదుపాయాలను సమకూర్చుతున్నారు. ముఖ్యంగా జలమయమైన రోడ్లు బాగు పడేనా..? ఇంతకీ వాటర్ ఫ్లోయింగ్ తగ్గుముఖం పట్టినప్పటికీ ముందు జాగ్రత్తగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ స్థానిక ఎస్సై లావణ్య ముందస్తు భద్రతతో సిబ్బంది రోడ్లపై ప్రయాణాలు చేయకుండా ప్రజా శ్రేయస్సు కొరకు ప్రజలు సురక్షితం గా ఉండాలని ముందు జాగ్రత్తతో రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తున్నారు. భారీ పెద్ద బారికేట్లతో రోడ్లను మూసివేశారు. అయినా ప్రయాణికుల అత్యవసర పరిస్థితుల దృష్టిలో పెట్టుకొని వాటర్ ఫ్లోయింగ్ తగిన పిదప తప్పనిసరి పరిస్థితులలో జాగ్రత్తగా నెమ్మదిగా ప్రజలకు ప్రయాణానికి సహకరిస్తున్నారు. ఈ యొక్క జలదిగ్బంధం సంబంధించిన కార్యక్రమంలో మండల అధికారులు శ్రేయ శక్తుల శ్రమించి, వారి బాధ్యతను నిలబెట్టుకున్నందుకు ప్రజల ఆదేశాల మేరకు సుమారు 48 గంటలు పనిచేసిన వైనం. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, రక్షణ శాఖ, మండల అభివృద్ధి శాఖ, విద్యుత్ శాఖ, ఇరిగేషన్ డిపార్ట్మెంట్, ఆర్ అండ్ బి, పలు శాఖల అధికారులు పలుమార్లు పర్యవేక్షించి ప్రజల సంరక్షణ కొరకు ఛాయాశక్తుల కృషి చేసినందుకు వారికి ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## భారీ వర్షంతో దెబ్బతిన్న పంటలను పరిశీలించిన ఏ ఈ ఓ దేవేంద్ర

కామారెడ్డి రూరల్ ఆగస్టు 29 ప్రజా జ్యోతి: మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కామరెడ్డి మండలంలోని ఇస్రోజీవాడి గ్రామంలో తీవ్ర నష్టం వాటిల్లింది వారి పత్తి సోయాబీన్ వరి చెరుకు మొక్కజొన్నపంటలను ఈరోజు ఏ ఈ ఓ దేవేంద్ర పరిశీలించారు రైతులు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు ఈ నేపథ్యంలో గ్రామ ప్రజలు ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు ఈ కార్యక్రమంలో ఏఈఓ దేవేంద్ర మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుదర్శన్ రావు కనకంటి చిన్న సాయిలు దుబ్బాక సంతోష్ గాండ్ల రమేష్ పత్రి సురేష్ లోకటి ప్రశాంత్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## అన్ని గ్రామాలలో వైద్య సేవలు



బిక్కనూరు ఆగస్టు 29 (ప్రజా జ్యోతి) : భిక్కనూరు మండలంలోని అన్ని గ్రామాలలో ప్రభుత్వ ప్రాథమిక వైద్య అధికారి యామిమా ఆధ్వర్యంలో ..ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు నిర్వహిస్తున్న క్యాంపులను పరిశీలించి, క్యాంపులకు వచ్చిన పేషంట్ల కు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది.సిద్ధ రామేశ్వర నగర్, పాత హరిజనవాడ, పెద్ద మల్లారెడ్డి భాగిర్తిపల్లి ,రామేశ్వర్ పల్లి రిహబిలిటేషన్ సెంటర్లో ఉన్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించి, తగు మందులు ఇవ్వడం జరిగింది .గ్రామాలలో వర్షాల వల్ల అతలాకుతులమైన గ్రామాల లోని ప్రజలకు ఆరోగ్యశాఖ తరఫున అందరినీ అలర్ట్ చేసి ఆశా కార్యకర్తల అందరి ఇంటింటికి పంపించి అవసరమైన చోట వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు కాచి చల్లార్చిన నీటిని తాగాలని ,నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, తద్వారా దోమలు పుట్టకుండా, కుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, వేడి ఆహార పదార్థాలు పొద్దున ,రాత్రి వండుకొని తినాలని, బయట ఆహార పదార్థాలు తినవద్దని ప్రజలందరికీ తెలియజేశారూ.మండలంలోని అన్ని గ్రామాల్లో వైద్యాధికారి యమీమా సుడిగాలి పర్యటన చేసి ఉపకేంద్రాల్లోని వైద్య సిబ్బంది పనితీరును పరిశీలించారు.ఆరోగ్య సిబ్బందికి ప్రజలకు అందుబాటులో ఉండాలని, తగ్గిన మందులు నిల్వ చేసుకొని ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు.అదేవిధంగా పాత హరిజనవాడలో ఫిట్స్ వచ్చిన పేషెంట్ ను 108 అంబులెన్స్ ద్వారా మెరుగైన వైద్యం కోసం కామరెడ్డికి పంపించారు.మరియు రామేశ్వర్ పల్లి గ్రామంలో గర్భిణీ స్త్రీని సురక్షిత ప్రసవం కొరకు కామరెడ్డి జిల్లా ఆసుపత్రికి 108 అంబులెన్స్ లో పంపించడం జరిగింది.ఈ విపత్కర సమయంలో ప్రజలకు అందుబాటులో ఉన్న వైద్య సిబ్బందికి అన్ని గ్రామాల ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నీట మునిగిన పొలాలను పరిశీలించిన ఏడిఏ

ప్రజా జ్యోతి బీర్కూర్ ఆగస్టు 29. బీర్కూర్ మండల కేంద్రంలో గత మూడు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షానికి నీట మునిగిన పోలాలను శుక్రవారం ఏడిఏ అరుణ ఏఈఓ మీనా,రైతులతో కలిసి పరిశీలించారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వర్ష బీభత్సానికి నీట మునిగిన వరి పంట, రైతుల యొక్క వివరాలను ఉన్నతాధికారులకు పంపించడం జరిగిందన్నారు.



## వేగంగా రైల్వే మరమ్మతు పనులు



భిక్కనూరు ఆగస్టు 29 (ప్రజా జ్యోతి) భిక్కనూరు మండలంలో గత మూడు రోజులుగా కురిసిన భారీ వర్షానికి సిద్ధ రామేశ్వర నగర్ తిప్పాపూర్ మధ్యన గల రైల్వే ట్రాక్ పూర్తిగా ధ్వంసం అయిపోవడంతో, సంఘటన స్థలాన్ని రైల్వే ఐజి రమేష్ నాయుడు పర్యవేక్షించారు . యుద్ధ ప్రాతిపదికన రైల్వే మరమ్మత్తు పనులను శరవేగంగా పూర్తి చేసే దిశగా గత మూడు రోజుల నుండి పనులు కొనసాగిస్తున్నారు. రెండు రోజుల్లో రైళ్ల రాకపోకలు యధావిదంగా ఉంటాయని తెలియజేశారు.

## జుక్కల్ మాజీ శాసనసభ్యుడు హనుమంత్ షిండే ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌లో చేరికలు

మద్నూర్ ఆగస్టు 29 ప్రజా జ్యోతి. డోంగ్లీ మండల మొఘ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జానిమియా కాంగ్రెస్ సీనియర్ నాయకులు బల్లూరే శ్రీనివాస్ రాజు మహారాజ్ రఫీక్ బిఆర్ఎస్ పార్టీ లో మాజీ ఎమ్మెల్యే హనుమంత్ షిండే ఆధ్వర్యంలో చేరడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ డోంగ్లీ అధ్యక్షుడు విజయ్ పటేల్ మద్నూర్ మాజీ సర్పంచ్ సురేష్ చిన్న శక్కారగా మాజీ సర్పంచ్ గఫ్ఫార్ బిఆర్ఎస్ మద్నూర్ మండల పార్టీ ఉపాధ్యక్షు గోవింద్ పటేల్ సుల్తాన్ మిర్జా హన్మంత్ రావు శివ కుమార్ పటేల్ బషీర్ పాలుగోన్నారు.



## ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం: జాన్ వెస్లీ



భిక్కనూరు ఆగస్టు 29 (ప్రజా జ్యోతి) : భిక్కనూరు మండలంలోని లక్ష్మీదేవిని పల్లి గ్రామాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ సందర్శించారు.ఆయన మాట్లాడుతూ.. ముందస్తు చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు.పంట నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకోవాలని ,ముందస్తు చర్యగా అవసరమున్న చోట వంతెనలు నిర్మించి ఉంటే ,కొంతవరకు నష్టం తగ్గేదని తెలిపారు.అంతంపల్లి ,లక్ష్మీదేవినిపల్లి మధ్యగల ఎడ్లకట్ట వాగుపై వంతెన నిర్మాణం చేపట్టాలని, మండలంలో వందల ఎకరాల పంట నష్టం జరిగిందని,ఎటు చూసినా ఇసుక మేటలు దర్శనమిస్తున్నాయని, వాటిని తీయడం రైతులకు ఖర్చుతో కూడుకున్న పని కాబట్టి, ప్రభుత్వం సహాయక చర్యలు చేపట్టి రైతులకు అండగా నిలవాలని,ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, సిపిఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

## శరవేగంగా రోడ్డు మరమ్మతులు

కామారెడ్డి రూరల్ ఆగస్టు 29 ప్రజా జ్యోతి: కామారెడ్డి మండలంలోని గత మూడు రోజుల్లో కృష్ణ భారీ వర్షానికి తిమ్మక్ పల్లి సోమరం మధ్యన గల రోడ్డు మరవత్తులు శరవేగంగా నిర్వహించాలని తిమ్మప్ప పల్లి గ్రామానికి ఈరోజు కామారెడ్డి ఎమ్మార్వో జనార్ధన్ ఎంపీడీవో ఎఫ్ సి బా రాణి గ్రామానికి వచ్చి పనులు తొందరగా ముగించాలని కోరారు గ్రామ సెక్రెటరీ నవీన్ రమేష్ నవీన్ సాయిలు ప్రవీణ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు



# భిక్కనూరులో దెబ్బతిన్న రోడ్ల పరిశీలన



బిక్కనూరు ఆగస్టు 29 (ప్రజా జ్యోతి) : బిక్కనూర్ మండలంలో భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్లను కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ శుక్రవారం పరిశీలిం చారు.మండల కేంద్రంలోని గిద్ద హరిజనవాడకు వెళ్లే రోడ్డు పూర్తిగా కో సుకుపోయి, కుంగిపోయింది.దీంతో రాకపోకలు నిలిచిపోయాయి. ఆయన రోడ్డును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.అదేవిధంగా సిద్దరామేశ్వర ఆలయానికి వెళ్లే దారిలో రోడ్డు పూర్తిగా ధ్వంసం అవ్వడంతో సహాయక చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.వర్షాన్ని సైతం లెక్కచేయకుండా అధికారులు వరద ప్రభావిత ప్రాంతాల్లో అందుబాటులో ఉన్నందుకు వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజ్ కిరణ్ రెడ్డి ,తహసిల్దార్ సునీత పాల్గొన్నారు.

# వర్ష బీభత్సం



**ధ్వంసమైన రహదారులు**

**పొంగి పొర్లిన చెరువులు, కుంటలు, వాగులు**

**తెగిన తరచంద్ కుంట**

**కొట్టుకుపోయిన పంటలు, తీవ్ర ఆస్తి నష్టం**



సదాశివనగర్ ఆగస్టు 29 (ప్రజాజ్యోతి) సదాశివనగర్ మండలంలో గత మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు అంత అతలాకుతలమైంది. వర్ష బీభత్సం అపార నష్టాన్ని మిగిల్చింది. చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా భారీగా వర్షం కురిసింది. వరద తాకిడికి రహదారులు ధ్వంసం అయ్యాయి. కుంభవృష్టితో చెరువులు,వాగులు, వంకలు పొంగి పొర్లాయి. పంట పొలాలు వరద ఉధృతికి కొట్టుకపోయి ఆస్తి నష్టం జరిగింది. ఆరుగాలం శ్రమించిన పంట వరద పాలు కావడంతో రైతులు కన్నీటి పర్యాంతమవుతున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టం వివరాలను సేకరిస్తున్నారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో అధికారులు సహాయక చర్యలు తీసుకుంటున్నారు. వజ్జెపల్లి తండాలో భారీ వర్షం వలన వరదకు గురై తరచంద్ కుంట పూర్తిగా తెగిపోయింది. దాదాపు వందల ఎకరాల వరి పొలాలు దెబ్బతిన్నాయి. తెగిపోయిన కుంటను ఇరిగేషన్ అధికారులతో కలిసి స్థానిక నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..ఎగువన కురిసిన భారీ వర్షాలకు కుంటలో పెద్ద మొత్తంలో వరదనీరు చేరడంతో కుంట మధ్య నుంచి పూర్తిగా తెగిపోవడం జరిగిందని తెలిపారు. వరద నీరుతో కింది భాగంలో ఉన్న పంట పొలాలు దాదాపు వందల ఎకరాలు నష్టపోవడం జరిగిందని అన్నారు. తరచంద్ కుంటను అధికారుల సమక్షంలో స్థానిక నాయకులు ఎమ్మెల్యేను సంప్రదించగా ఆయన సానుకూలంగా స్పందించి తెగిపోయిన కుంటను నిర్మాణం చేపడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ జావీద్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సంగారెడ్డి, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు లింగాగౌడ్,ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం సురేందర్ రాథోడ్,పంచాయతి సెక్రెటరీ పాపిరెడ్డి,ఏబివిస్ మండల ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్,నాయకులు రమేష్ నాయక్,గంగారాం,దూమ,మోహన్ సింగ్,శ్రీనివాస్ గౌడ్,గణేష్,ప్రేమ్ కుమార్,సరిచంద్,దశరథ్,కైలాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఎల్లారెడ్డికి ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతా

**-ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు**

నాగిరెడ్డిపేట్,ఆగష్టు29(ప్రజాజ్యోతి): గత మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు ఎల్లారెడ్డి నియోజక వర్గానికి భారీగా నష్ట జరిగిందని,నష్టపోయిన వారికీ ఆదుకోవడానికి నియోజకవర్గానికి ప్రత్యేక ప్యాకేజి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతానని,నేటి నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో నష్టపోయిన వివరాలను ప్రస్తావిస్తానని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అన్నారు.శుక్రవారం నాగిరెడ్డిపేట్ మండలంలోని పోచారం ప్రాజెక్ట్ ని సందర్శించి,భారీ వరద తాకిడి ప్రాజెక్ట్ వద్ద గండి ఏర్పడడంతో మరమ్మత్తు పనులను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భారీ వర్షాల ధాటికి ఎల్లారెడ్డి నియోజకవర్గానికి అధికనష్టం వాటిల్లినందున డ్యామేజీ కంట్రోల్ కోసం ప్రత్యేక ప్యాకేజి ఇవ్వాలని ప్రభుత్వానికి కోరతానని పేర్కొన్నారు. 103 సంవత్సరాల పోచారం ప్రాజెక్టుకు ఎన్నడూ లేని విధంగా పరిమితిని మించి 1లక్షా 82 వేల క్యూసెక్కుల వరద నీరు వచ్చిన పురాతన కట్టడాల ప్రభావంతో పోచారం ప్రాజెక్టు తెగినా గట్టిగా నిలబడి ప్రజల ప్రాణాలను కాపాడిందని ఆయన తెలిపారు.భారీ వర్షానికి నియోజక వర్గంలో భారీగా పంటలు నీటమునిగాయని,ప్రతి ఒక్క రైతుకు పంట నష్ట పరిహారం అందేలా నా శాయశక్తుల కృషి చేస్తానని,రైతులు ఎవరు అధైర్య పడవద్దని పంట నష్టపోయిన వివరాలను అధికారులు అంచనా వేస్తున్నారని రైతులకు భరోసా కల్పించారు.అకాల వర్షాల వల్ల,భారీ వరదతో ఇండ్లు కూలిపోయిన వారికీ జిల్లా కలెక్టర్,రెవెన్యూ మంత్రితో మాట్లాడి ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యేలా కృషి చేస్తానని ఆయన తెలిపారు.యుద్ధ ప్రాతిపదికన అధికారులు అందరు పనిచేస్తున్నారని,అధికారులు,నాయకుల సహకారంతో ప్రాణనష్టం జరగకుండా కాపాడుకోగలిగామని వారికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.నియోజకవర్గాల్లో ప్రధాన రహదారులు,గ్రామాల్లోని రోడ్లు దెబ్బతిన్నాయని,ఇంకా ఎక్కడెక్కడా ధ్వంసం అయ్యాయని త్వరలో వాటికి మరమ్మత్తులు చేయించి రాకపోకలు సాగేలా చూడాలని అధికారులు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఆర్డీవో పార్ధసింహారెడ్డి,డీఈ వెంకటేశ్వర్లు,ఎల్లారెడ్డీ డిఎస్పీ శ్రీనివాస్ రావు,సీఐ రాజారెడ్డి,తహాశీల్దార్ శ్రీనివాస్ రావు,ఎస్సై భార్గవ్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్,తాండూర్ సొసైటీ చైర్మన్ గంగారెడ్డి,నాయకులు రామచంద్ర రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,విక్రాంత్ రెడ్డి,మురళి గౌడ్,ఇమాం,సురేందర్ గౌడ్,శివకుమార్,కిరణ్ కుమార్,శేఖర్,సంజీవులు,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ పునరుద్ధరణ

నాగిరెడ్డిపేట్,ఆగష్టు29(ప్రజాజ్యోతి): మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు నాగిరెడ్డిపేట్ మండలం వరద ముంపుకు గురికాగా,విద్యుత్ నియంత్రికలు నీట మునిగినట్లు ఏఈ నాగరాజు శుక్రవారం తెలిపారు.ఈ సందర్భంగా వారు గత మూడు రోజులుగా మండలంలో ఛీనూర్ పీడర్ గల గ్రామాల్లో విద్యుత్ లేకపోవడంతో వరద ముంపులో గల విద్యుత్ నియంత్రికలను సరిచేసేందుకు నీటిలో తెప్పపై వెళ్లి వాటిని సరిచేసి విద్యుత్తును పునరుద్ధరించినట్లు వారు తెలిపారు.వారి వెంట లైన్ ఇన్స్పెక్టర్ సురేందర్,లైన్ మెన్ విఠల్,ఏఎల్ఎం కృష్ణ ఉన్నారు.

## పోలీస్‌ల సేవలు భేష్

రామారెడి ఆగస్టు 28 (ప్రజా జ్యోతి): రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువులు కుంటలు వాగులు వంకలు నిండి పొంగిపొర్లుతున్న తరుణంలో రోడ్లు కాల్వాట్లు తెగిపోయిన సందర్భంగా ప్రజలకు ప్రయాణికులకు రాకపోకలకు ఇబ్బందులు జరిగాయి. ముందస్తు చర్యలో భాగంగా ఎలాంటి ప్రాణ నష్టం ఆస్తి నష్టం కాకుండా పోలీస్ సిబ్బంది తక్షణ చర్యలు చేపట్టి భారీకేడ్లను ఏర్పాటు చేసి రామారెడ్డి మండల కేంద్రంలో ప్రమాద సూచికల వద్ద పోలీస్ పహారా కట్టుదిట్టం చేశారు. రాకపోకలకు కొద్దిగా ఇబ్బంది కలిగిన ప్రజా శ్రేయస్సు కొరకు చర్యలు తీసుకోక తప్పలేదు, రెస్క్యూటీం సహాయంతో వాగులో కొట్టుకపోయిన వ్యక్తిని కొన్ని గంటలపాటు కష్టపడి కాపాడడం జరిగింది. అదేవిధంగా శుక్రవారం ఎక్సెల్ పై వస్తున్న వ్యక్తి భారీ ప్రవాహానికి కొట్టుకుపోతున్న తరుణంలో పోలీస్ సిబ్బంది కాపాడి సురక్షిత ప్రాంతానికి తరలించడం జరిగింది. స్థానిక ఎస్సై లావణ్య మాట్లాడుతూ ప్రజాలు ప్రయాణించే మార్గంలో లోతట్టు ప్రాంతాల ను గమనించి ప్రయాణించాలని సురక్షితంగా గమ్యస్థానాలకు చేరాలని ప్రజలకు సూచించారు.



## ప్రకృతి విపత్తు నుంచి చేయూతనిచ్చిన చేతులు



భిక్కనూరు ఆగస్టు 29( ప్రజా జ్యోతి) భిక్కనూరు మండల కేంద్రానికి చెందిన కౌసల్యాదేవి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పెద్ద బచ్చుగారి జ్ఞాన ప్రకాష్ రెడ్డి గత మూడు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాల వల్ల ఎటువంటి ఆస్తి ,ప్రాణ నష్టం జరగకుండా ఉండడం కోసం, పాత హరిజనవాడ లో మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ తనకు ఆదర్శమని, ఆయన చేసిన సేవలను ఆదర్శంగా తీసుకొని 30 తాటిపత్రులను పాత ఇండ్లు ఉన్న ప్రతి ఒక ఇంటికి పంచడం జరిగింది. కాలనీవాసులు మాట్లాడుతూ... ప్రస్తుతం ఉన్న సమాజంలో ఇటువంటి మంచి మనసున్న వ్యక్తులు చాలా అరుదని, ఎటువంటి స్వార్థం లేకుండా, నిస్వార్థమైన మనసుతో కేవలం పేదల ప్రజల సంక్షేమం కోసం పనిచేసే గొప్ప మనసున్న వ్యక్తి అని కొనియాడారు .ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు, మాజీ సర్పంచ్ తునికి వేణు, మహేందర్రెడ్డి ,బోన్ల రామచంద్రం, తాటికొండ బాబు ,దప్పు రవి ,బాలరాజు, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులను వెంటనే ఆదుకోవాలి



మద్నూర్ ఆగస్టు 29 ప్రజా జ్యోతి ఏదైనా అనారోగ్యల సమస్య వస్తె వైద్యులు బాధితులకు మెరుగైన వైద్యం అందేలా కృషి చేయాలని సూచన చేయడం జరిగింది బిఆర్ఎస్ పార్టీ మీకు ఎలపుడు అండగా ఉంటుందిమాజీ ఎమ్మెల్యే షిండే మీరిచ్చే హామీలలో రైతన్నకు మహిళా మణులకు కౌలు రైతులకు రెండు సంవత్సరాల నుంచి ఉన్న బాకిని వెంటనే మా జుక్కల్ నియోజకవర్గంలో ఉన్న ముంపు గ్రామ వరద బాధితులకు విడుదల చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేసిన గౌరవ జుక్కల్ మాజీ శాసనసభ్యులు హన్మంత్ షిండే మా జుక్కల్ రైతన్నలకి కౌలు రైతులు కి పంట నష్ట పరిహారం ఇవలి అని ప్రభుత్వంనీ డిమాండ్ చేసిన జుక్కల్ మాజీ శాసనసభ్యులు హన్మంత్ షిండే గత కొన్ని రోజుల నుంచి కురుస్తున వర్షాలు వలన డోంగ్లి మండలం లోని సిర్పూర్, టాక్లీ గ్రామలలో వరద ఎక్కువ రావడం వలన వరద బాధితులకు మద్నూర్ మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో రియాబిలేషన్ ఏర్పాటు చేయడం జరిగింది కావున విషయం తెలుసుకున్న గౌరవ బిఆర్ఎస్ పార్టీ జుక్కల్ మాజీ శాసనసభ్యులు హన్మంత్ షిండే గ వరద బాధితులకు సానుభూతి తెలియజేసి అన్ని విధాలుగా మీకు సౌకర్యలు అందుతున్నాయా అనీ బాధితులకు అధికారులకు అడిగీ తెలుసుకోవడం జరిగింది తదనంతరం షిండే గారు వరద బాధితులకు మనోధైర్యం ఇచ్చి మీకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటది అని హర్షం వ్యక్తం చేయడం జరిగింది కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్న హామీల మేరకు రైతన్నలకు గాని కౌలు రైతులకు గాని మహిళా మణులకు గాని ఇస్తానన్న భరోసా రెండు సంవత్సరాలు కావస్తుంది కానీ ఇప్పటివరకు మీ హామీల పతనే లేదు కావున మీరు ఇచ్చే హాములలో మీరు మా ప్రజలకు బాకీ ఉన్నారు కావున అట్టి బాకీ ఉన్నవాటిని మా ముంపు గ్రామమైనటువంటి వరద బాధితుల కు ఇవ్వాలని జుక్కల్ మాజీ శాసనసభ్యులు హన్మంత్ షిండే ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

# దెబ్బతిన్న పంటలు



## నష్టం స్పష్టంగా అంచనా వేయని వ్యవసాయ శాఖ..?

రామారెడ్డి ఆగస్టు 28 (ప్రజా జ్యోతి) :తుఫాను ప్రభావం జిల్లా కేంద్రంతో పాటు రామారెడ్డి మండల కేంద్రంలో భారీ వర్షపాతం వలన చెరువులు కుంటలు నిండి కొన్నిచోట్ల వరద వృద్ధికి పంటలు కొట్టుకుపోయిన సందర్భాలు చాలావరకు ఉన్నాయి. దేశానికి వెన్నుముక రైతన్న అని చెప్పుకునే మనం భారీ వర్షానికి పంటలు అతల కుతలం అయిన సందర్భంగా పంట నష్టం భారీగానే జరిగిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే జిల్లా వ్యవసాయ యంత్రాంగం ఇప్పటివరకు అంచనా వ్యాయం, ఎంత మేరకు నష్టం వాటిల్లింది అనే అంచనాలు ఇప్పటివరకు స్పష్టత లేదు..? దెబ్బతిన్న పంటలకు, కోతకు గురైన ఇతరత్రా పంటల కు సంబంధించి రైతులు కన్నీరు మున్నిరవుతున్నారు. ఇప్పటికైనా వ్యవసాయ శాఖ స్పందించి రైతులకు జరిగిన నష్టాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని రైతులు కోరుతున్నారు. అయితే రైతు కు నష్టం అంచనా వేసి ప్రభుత్వం తరఫున వారికి సహాయం అందించాలని రైతులు కోరుతున్నారు.

## ఎస్పీ రాజేష్ చంద్ర..
## మరమ్మతు పనులు పరిశీలన



కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 29. (ప్రజాజ్యోతి): జాతీయ రహదారి ఎన్‌హెచ్-44లో టేక్రియాల్ వద్ద మరియు సిరిసిల్ల రోడ్ దాటి కామారెడ్డి ఎంట్రెన్స్ మధ్య వరదల కారణంగా దెబ్బతిన్న రోడ్డుపై జరుగుతున్న మరమ్మత్తు పనులను పరిశీలించారు. పనులు ఎంతవరకు పూర్తయ్యాయో స్వయంగా పర్యవేక్షించిన ఎస్పీ, సంబంధిత అధికారులతో మరమ్మత్తులు త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, కామారెడ్డి రూరల్ సిఐ రామన్, దేవునిపల్లి ఎస్సై రంజిత్ పాల్గొన్నారు.



## కోతకు గురైన రోడ్డు పరిశీలన

నాగిరెడ్డిపేట్,ఆగస్టు29(ప్రజాజ్యోతి): మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు మండలంలోని బంజారా వద్ద బోధన్ -హైదరాబాద్ ప్రధాన రహదారిపై భారీ వరద ప్రవాహంతో కోతకు గురికావడంతో శుక్రవారం ఎల్లారెడ్డి ఆర్డీవో సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా మండలంలో నూతనంగా నిర్మిస్తున్న జాతీయ రహదారి 765-డి బంజారా గ్రామం వద్ద భారీ వరదతో రోడ్డు కోతకు గురై మూడు రోజులగా రాకపోకలకు స్తంభించాయి.దింతో మండల కేంద్రానికి వెళ్ళడానికి అవకాశం లేకపోవడంతో స్థానిక ప్రజలు నిత్యావసర వస్తువులు కొనుగోలు చేసేలా తాత్కాలికంగా మొరం వేసేలా ఆర్డీవో చర్యలు తీసుకోవడంతో రాకపోకలు ప్రారంభించారు.ఆర్డీవో వెంట డిప్యూటీ తహాశీల్దార్ రాజేశ్వర్ ఉన్నారు.



# యూరియా కోసం రోడ్డుపై రాస్తారోకో

మాచారెడ్డి ఆగస్టు 29. (ప్రజాజ్యోతి) మాచారెడ్డి మండల కేంద్రం గాజ్య నాయక్ తాండ ఎక్స్ రోడ్ లోని శుక్రవారం రాత్రి రైతులు యూరియా కోసం రోడ్డుపై రాస్తారోకో చేపట్టారు. రైతులు మాట్లాడుతూ యూరియాను ఫర్టిలైజర్ దుకాన్ దారులు బ్లాక్ చేసుకొని ఎక్కువ ధరకు అమ్ముకుంటున్నారని మండిపడ్డారు. గంట సేపు పాటు రాస్తారోక నిర్వహించగా విషయం తెలుసుకున్న ఎస్సై అనిల్ కుమార్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని రైతులను సముదాయించి ఫోన్లో ఏడి, ఏవో తో మాట్లాడి దుకాణ్ దారులను పిలిపించి రైతులకు యూరియాను ఇప్పియడం జరిగింది. కార్యక్రమంలో రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పేదల పాలిట సురవరం

రామారెడ్డి ఆగస్టు 28 (ప్రజా జ్యోతి) నిరంతర అధ్యయనం, విస్తృత విషయ పరిజ్ఞానం, వాగ్ధాటి, రచనా కౌశలం, ఆత్మీయత, ఆచరణశీలత, నిబద్ధత, నిమగ్నత, కార్యదీక్ష, అంకితభావం మరియు మానవీయతా సుగుణం మొదలైన లక్షణాలన్నింటిని తనలో మూర్తీభవింపజేసుకున్న అపురూప మార్క్సిస్ట్ మేధావి, ఆదర్శ కమ్యూనిస్ట్ కామ్రేడ్ సురవరం సుధాకర్‌రెడ్డి. సాధారణ కార్యకర్త నుండి అంచెలంచెలుగా ఎదిగి భారత కమ్యూనిస్ట్ ఉద్యమంలో పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికై నవచరిత్రని సృష్టించి మేరు శిఖరంగా ఎదిగారు. మార్క్సిజం వెలుగులో ఎర్రజెండా నీడలో అంతిమ శ్వాస వరకు ఎత్తిన జెండా దించకుండా పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ఒకే పార్టీలో కొనసాగి ఎందరికో ఆదర్శప్రాయుడుగా నిలిచారు. భారత కమ్యూనిస్ట్ ఉద్యమంలోనే కాకుండా అంతర్జాతీయం గాను కూడా ఆయన అనేక ప్రజా పోరాటాలలో గొంతులేనివారి గొంతుకగా ఉద్యమించారు.



**జె.జె.సి.పి. బాబూరావు**
**రీసెర్చ్ స్కాలర్**



**ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని..!**

కోడేరు మండలంలో గల కొండ్రావుపల్లి గ్రామంలో సురవరం వెంకట్రామిరెడ్డి, ఈశ్వరమ్మ దంపతులకు 1942 మార్చి 25 నాడు ప్రథమ సంతానంగా జన్మించిన సురవరం సుధాకర్‌రెడ్డి తండ్రి నుండి స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని పుణికిపుచ్చుకున్నారు. గోల్కొండ పత్రిక వ్యవస్థాపకుడు, పెదనాన్న అయిన సురవరం ప్రతాపరెడ్డి కొనసాగించిన సాంస్కృతిక ఉద్యమ ఆదర్శాలను ఆయన అనుసరించారు. స్వగ్రామమైన జోగులాంబ గద్వాల జిల్లాలోని ఉండవల్లి మండలం కంచుపాడుపై ఉన్న మమకారంతో ఆయన తన తండ్రి వెంకట్రామిరెడ్డి పేరు మీద విజ్ఞాన కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఎందరినో

**విజ్ఞానవంతులుగాను..! మరియుఆదర్శవంతులుగాను తీర్చిదిద్దారు.**

సురవరం సుధాకర్‌రెడ్డి చిన్ననాటి నుండి ఆదర్శ భావాలతో నడుచుకునేవారు. విద్యార్థి – యువజన నాయకుడిగా ఆయన అనేక సమస్యల పరిష్కారాల కోసం ఉద్యమించి క్రమంగా భారత కమ్యునిస్టు పార్టీలో చేరి తనకంటూ ప్రత్యేక గుర్తింపు సొంతం చేసుకున్నారు. సురవరం సుధాకర్‌రెడ్డి రెండుసార్లు నల్గొండ నుండి పార్లమెంట్ సభ్యులుగా ఎన్నికై ప్రజా సమస్యల పరిష్కారాల కోసం ప్రజాగొంతుకగా నినదించారు.

**సాధారణ కార్యకర్తగా..!**

సురవరం సుధాకర్‌రెడ్డి సాధారణ కార్యకర్త నుండి అంచెలంచెలుగా ఎదుగుతూ సి.పి.ఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా వరుసగా మూడుసార్లు ఎన్నికై సరికొత్త చరిత్రను సృష్టించారు. చంద్రరాజేశ్వర రావు తరువాత సి.పి.ఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన రెండో తెలుగు వ్యక్తిగా సురవరం సుధాకర్‌రెడ్డి చరిత్ర సృష్టించారు. ఆయన పార్లమెంట్ సభ్యులుగా కొనసాగిననూ మరియు జాతీయ ప్రధాన కార్యదర్శిగా కొనసాగిననూ కూడా తనను అతి సామాన్యమైన వ్యక్తిగానే భావించుకున్నారు.

**భూస్వామ్య కుటుంబంలో..!**

జన్మించిన సురవరం సుధాకర్‌రెడ్డి తొలిసారిగా కర్నూలు జిల్లా మొలగవల్లి గ్రామంలో మిగులు భూములపై భూపోరాటంలో పాల్గొన్నారు. క్రమంగా ఆయన అనేక జిల్లాలో అనేక భూపోరాటాలలో పాల్గొని పేదలకు అండగా నిలిచారు. విద్యుత్ బిల్లుల పెంపునకు వ్యతిరేకంగా వామపక్షాలు చేసిన పోరాటంలో ఆయన కీలక పాత్ర పోషించారు. పెట్టుబడిదారీ – సామ్రాజ్యవాద విధానాలను సురవరం సుధాకర్‌రెడ్డి తీవ్రంగా ప్రతిఘటించారు. అలాగే మతోన్మాద రాజకీయాలకు వ్యతిరేకంగా ఆయన లౌకిక ప్రజాతంత్ర ఉద్యమాల ద్వారా తీవ్రంగా నిరసించారు. వృద్ధాప్య సమస్యలతో బాధపడుతూ అనారోగ్యంతో ఉన్నా కూడా అంతిమ శ్వాస దాకా పార్టీ ఆశయాల కోసం ఆయన పరితపించారు.

**ఆదర్శాలు చెప్పడం వేరు..!**

ఆ ఆదర్శాలను కడదాకా ఆచరించి ఆదర్శంగా నిలవడం వేరు. ముఖ్యంగా 'తాము ఆదర్శ కమ్యూనిస్టులం' అని గొప్పలు చెప్పుకుంటూనే పెట్టుబడిదారీ లక్షణాలను ప్రదర్శిస్తూ ప్రజలను మభ్యపెడుతున్న వారెందరో ఉన్నారు. కాని వారిలో ఆదర్శ కమ్యూనిస్ట్ లక్షణాలు ఏ ఒక్కటి కూడా లేకపోవడం చాలా స్పష్టంగా తేటతెల్లం అవుతూనే ఉంటుంది. కాని కొందరు కమ్యూనిస్టులు మాత్రమే ఆ ఆదర్శాలను కడదాకా ఆచరించి భావి సమాజానికి ఆదర్శప్రాయులుగా నిలుస్తారు. ఆ కోవలోనే 'సురవరం సుధాకర్‌రెడ్డి ఆదర్శ కమ్యూనిస్ట్ గాను నిలిచారు' అని ఘంటాపథంగా చెప్పవచ్చు.

## సురవరం

**మరణం కష్టజీవులకు మరియు భారత కమ్యూనిస్టు ఉద్యమానికి తీరనిలోటు. ఆయన కోరిక మేరకు పరిశోధనల నిమిత్తం పార్థీవ దేహాన్ని గాంధీ మెడికల్ కాలేజీకి దానం చేయడం తద్వారా ఆయన చావు అనంతరం కూడా ప్రజాసేవకు అంకితం చేయడాన్ని సమున్నతంగా ఎత్తిపడుతుంది. ఇటీవలి కాలంలో కమ్యూనిస్టులు తమ మరణాంతరం పార్థీవ దేహాలను వైద్య పరిశోధనల నిమిత్తం దానం చేస్తూ వైద్యరంగ ఆవిష్కరణలకు దోహదపడుతుండడం శుభపరిణామం.**

## చివరి క్షణం వరకు...!

తాను నమ్మిన సిద్ధాంతాలకు అనుగుణంగా ముందుకు సాగిన సురవరం సుధాకర్‌రెడ్డి ఎందరికో ఆదర్శప్రాయుడుగా నిలిచి భారత కమ్యూనిస్ట్ ఉద్యమ చరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని ఆవిష్కరించుకున్నారు. చంద్ర రాజేశ్వరరావు అడుగుజాడలలో పురోగమించిన సురవరం సుధాకర్‌రెడ్డి భావితరాలకు 'ఆదర్శ కమ్యూనిస్ట్' గాను వెలుగొందుతూనే ఉంటారు. అంతిమంగా సురవరం సుధాకర్‌రెడ్డి రాజకీయ వారసత్వాన్ని సమున్నతంగా ఎత్తిపడుతూ అదే పోరాట స్ఫూర్తితో ఆయన ఆశయాలను సాధించే దిశగా 'వర్గ దోపిడీలేని సమసమాజ స్థాపన' కోసం నిరంతర పోరాటాలు కొనసాగించడమే ఆయనకు అందించే నిజమైన నివాళి కాగలదు.

**సురవరం సుధాకర్‌రెడ్డి జీవితంలో..!**

ఏ ఒక్క ఫిర్యాదు గాను, ఏ ఒక్క ఆరోపణ గాని వెలుగు చూడలేదు. ఆయన ఏ విధమైన ఒత్తిడులకు లోను కాలేదు. ఆయనలో గర్వం ఏ కోశానా లేదు. ఆయన ఏ వయసు వారితోనైననూ సమప్రాధాన్యంతో వ్యవహరించేవారు. నటనలు, బోడు మాటలకు ఆయన జీవితంలో ఏమాత్రం స్థానం లేదు. సురవరం సుధాకర్‌రెడ్డి రాగద్వేషాలకు అతీతంగా జీవించారు. ఆయన ప్రామాణిక జీవనాన్ని ఎంచుకొని జీవించిన పరిపూర్ణ మానవుడు. మంచి సుగుణాలున్న మంచి మనిషి. శ్రమశక్తిపై అపార నమ్మకాన్ని కలిగి ఉండి ఇతరులకు ఏమాత్రం భారం పడకుండా వ్యవహరించేవారు.

## పేద ప్రజల గుండెల్లో...!

**చిరస్మరణీయమైన ముద్రవేసిన భారత కమ్యూనిస్టు పార్టీ (సి.పి.ఐ) మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సురవరం సుధాకర్‌రెడ్డి ఈ నెల 22 నాడు మరణించడం కడు విషాదకరం. ఆయన మరణం నన్ను తీవ్రంగా కలచివేసింది. నేను సురవరం సుధాకర్‌రెడ్డి గారిని నా చిన్ననాటి నుండి అనేక సార్లు ప్రత్యక్షంగా చూసి కమ్యూనిజం పట్ల ఆసక్తి పెంచుకున్నాను. నాకు ఆయన అంటే ప్రత్యేక అభిమానం ఉండేది. నేను ఆయనతో ఆయా రాజకీయ అంశాలపై అనేక సంభాషణలు చేశాను. 'ఆయనను ఆదర్శ కమ్యూనిస్ట్ గాను భావించి కమ్యూనిస్ట్ గాను తీర్చిదిద్దబడ్డాను' అని నేను సగర్వంగా చెప్పగలను. నేడు ఆయన మరణించిననూ నిప్పురవ్వలై ఎగిసే ప్రతి ప్రజా పోరాటంలోనూ ఆయన 'ఉదయించే సూర్యుడు'లా వెలుగుచూస్తూనే ఉంటారు.**

నిరాడంబరంగా ఉండడాన్ని ఆయన ఒక పద్ధతిగా పెట్టుకొని జీవించారు. ఆడంబరత్వాన్ని, విలాసవంత జీవితాన్ని ఆయన చైతన్యపూర్వకంగా తృణీకరించారు. సౌమ్యత, మృధుస్వభావం, శాంతి – సామరస్యం, గౌరవం మొదలైన వాటన్నింటిని ఆయన తనలో మూర్తీభవించుకుని అజాతశత్రువుగా వెలుగొందారు.

**సురవరం సుధాకర్‌రెడ్డి..!**

తన జీవితాన్ని మొత్తం కష్టజీవులకు అంకితం చేసి వారి కష్టాలతో సహవాసం చేశారు. 'అసమానతలు లేని సమాజం ఆవిష్కరింపబడాలి' అని ఆయన బలంగా ఆకాంక్షించారు. ఆ ఆశయ సాధన కోసమే ఆయన అనుక్షణం ఆరాటపడేవారు. ఆయన అనేక సవాళ్లను అధిగమించి సాధారణ స్థాయి నుండి ఉన్నత స్థానానికి ఎదిగిననూ కూడా అతి సాధారణ జీవితాన్ని గడిపి ఎందరికో ఆదర్శప్రాయంగా నిలిచారు.

## ఫోన్లు అందజేత

మోర్తాడ్ ఆగస్టు 29(ప్రజా జ్యోతి) మోర్తాడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫోన్లను పోగొట్టుకున్న వారికి శుక్రవారం స్థానిక ఎస్సై బి రాము 6 గురు సెల్ ఫోన్లను బాధితులకు అందజేశారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న వారు బాధితుల ఫిర్యాదు మేరకు సీఈఐఆర్ (సెంట్రల్ ఈక్వయిప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) పోర్టల్ ద్వారా తమ ఫోన్లను ట్రాక్ చేసి తిరిగి పొందే అవకాశం ఉందని వివరించారు. ఫోన్ చోరీ అయిన పోగొట్టుకున్న వెంటనే ఫిర్యాదు చేయడం ద్వారా దొంగతనమైన మొబైల్ ఫోన్‌లను సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తించవచ్చని అన్నారు. అలాగే చోరి అయిన ఫోన్ ల వివరాలను సి ఈ ఐ ఆర్ పోర్టల్ లో ఎంట్రీ చేసి రికవరీ లో సహాయపడిన పోలీస్ కానిస్టేబుళ్లను మోర్తాడ్ ఎస్సై బి రాము అభినందించారు.

## తెలుగు భాషను పరిరక్షించుకుందాం

మోర్తాడ్ ఆగస్టు 29(ప్రజా జ్యోతి). అమ్మతో ఉండే అనుబంధం లాంటిదే మనకు మాతృభాషతో ఉండే సంబంధం అలాంటి తెలుగు భాషని పరిరక్షించుకుందామని గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు వెంకటయ్య అన్నారు.శుక్రవారం మోర్తాడ్ మండలంలోని శేట్ పల్లీ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కరుణ ట్రస్ట్ ఆధ్వర్యంలో తెలుగు భాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తెలుగు భాష పరిరక్షణకై ప్రతి ఒక్కరు తమవంతుగా కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయురాలు గోదావరిని ఘనంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపరు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, సభ్యులు నర్సయ్య రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బాల త్రిపుర సుందరి దేవి ఆలయ నూతన కమిటీ నియామకం.

ఎడపల్లి ఆగస్ట్ 29(ప్రజాజ్యోతి) ఎడపల్లి మండలం మంగల్ పాడ్ గ్రామంలోని బాల త్రిపుర సుందరి దేవి ఆలయ నూతన కమిటీని శుక్రవారం గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా బిల్లా రామ్మోహన్, అధ్యక్షులుగా నార్ల గోవర్ధన్ గుప్తా, ఉపాధ్యక్షులుగా చేపూర్ నగేష్ గౌడ్, సురేష్ ప్రధాన కార్యదర్శిగా సుప్పాల భూషణ్, కోశాధికారిగా జక్కల్ ప్రవీణ్, కార్యదర్శిగా గవ్వల అశోక్, సలహాదారులుగా చిట్యాల నరేందర్, గూప గంగాధర్, దేగం గణేష్, మచ్చ రాములు, సాయిలు, మంగలి లక్ష్మణ్, గాంధారి లచ్చా రెడ్డి, కుమ్మరి లింగ%శీ%,ఎంపికయ్యారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు బిల్లా రామ్మోహన్ మాట్లాడుతూ నూతనంగా ఎంపికైన శ్రీ త్రిపుర బాల సుందరి దేవి ఆలయ నూతన కమిటీ పాలకవర్గంతో పాటు, గ్రామస్తులు, విద్యావంతులు, యువకులు,పెద్దలు ఆలయ అభివృద్ధికి తోడ్పాటు, తమ వంతు సహకారం అందించాలని ఆయన కోరారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి గాయాలు

### ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు .ఎస్సై ముత్యాల రమ.

ఎడపల్లి ఆగస్ట్ 29 (ప్రజాజ్యోతి) : బోధన్- నిజామాబాద్ ప్రధాన రహదారి ఎడపల్లి మండల పరిధిలోని సాఠాపూర్ గేట్ సమీపానగల డివైదర్ను ఢీకొని ఓ వ్యక్తి తీవ్ర గాయాల పాలైనట్లు ఎడపల్లి పోలీసులు తెలిపారు.పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బోధన్ పట్టణంలోని రెంజల్ బేస్కు చెందిన ఎస్.కె అన్సర్ అనే వ్యక్తి తన మోటార్ సైకిల్ పై బోధన్ నుండి నిజామాబాద్ కు సొంత పనులకు వెళుతుండగా సాటపూర్ గేటు వద్ద గల డివైడర్ను బలంగా ఢీకొనడంతో వ్యక్తికి తీవ్రగాయలైనట్లు పోలీసులు తెలిపారు. తీవ్రంగా గాయపడ్డ వ్యక్తిని చికిత్స నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి 108 అంబులెన్స్లో తరలించామన్నారు. తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎడపల్లి ఎస్సై ముత్యాల రమ తెలిపారు.

## నష్టపోయిన పంట పొలాలను పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి.

రెంజల్, ఆగష్టు 29( ప్రజా జ్యోతి న్యూస్ ) : ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలకు జరిగిన పంట నష్టాన్ని మండల స్థాయి అధికారులు నివేదికలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాలని సూచించడంతో రెంజల్ మండల కేంద్రంలోని కందకుర్తి, నీలా, బోర్గం, తాడిబిలోలి గ్రామాలలో శుక్రవారం భారీ వర్షాలకు నష్టపోయిన వ్యవసాయ పంట పొలాలను మండల వ్యవసాయ అధికారి సిద్ధిరామేశ్వర్ రైతులతో పంట పొలాల దగ్గరికి వెళ్లి పరిశీలించారు. అనంతరం మండలంలోని అన్ని గ్రామాలలో సర్వే చేసి ప్రభుత్వానికి నివేదికలు పంపనున్నట్లు తెలిపారు. దీనికి వ్యవసాయ పంట పొలాలు నష్టపోయిన రైతులందరూ సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అబ్బు,రైతులు గ్రామ కమిటీలు పాల్గొన్నారు.



# పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం తక్షణమే అందించాలి

మాజీ రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ బాజీరెడ్డి గోవర్ధన్



సిరికొండ: ఆగస్టు, 29 (ప్రజా జ్యోతి): నిజామాబాద్ జిల్లా రూరల్ ఇందల్వాయి, ధర్పల్లి, సిరికొండ మండలంలో గత రెండు రోజులు కురిసిన భారీ వర్షాలకు ధ్వంసమైన వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి వారికి ధైర్యం చెప్పిన తెలంగాణ రాష్ట్ర మాజీ ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్. ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. రోడ్లను, బ్రిడ్జిలను, ఇండ్లలోకి నీళ్లు వెళ్లిన బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని, ఇండ్లలోకి నీరు వెళ్లిన బాధితులకు బట్టలు, దుప్పట్లు, బియ్యం, కారము, ఉప్పు, తక్షణ సహాయం కింద వారికి అందించాలని అన్నారు. భూములు కొట్టుకపోయి ఇసుక మెట్ట పెట్టిన వరి పంట రైతులకు ఎకరానికి 30 నుండి 40 లక్షలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పుడే సర్వే చేస్తుంది సర్వే అనంతరం త్వరగా ప్రభుత్వం ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెద్ద వాల్గొట్, కొండూర్, చిన్న వాల్గొట్, హెూన్నాజిపేట్, వాడి, తండాలలో పలు గ్రామాలలో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రూరల్ బి ఆర్ ఎస్ పార్టీ ఇన్చార్జ్ బాజిరెడ్డి జగన్, మండల అధ్యక్షుడు నారబోయిన శ్రీనివాస్, పెద్ద వాల్గొట్ మాజీ సర్పంచ్ దాస్, మాజీ జెడ్పిటిసి ఫిలిప్, సిరికొండ మాజీ సర్పంచ్ ఏన్నం రాజారెడ్డి, మాజీ ఎంపీపీ తోట రాజన్న, గడ్కుల్ భూషణ్ రెడ్డి, జంగిలోడి తండా మాజీ సర్పంచ్ గంగాధర్, హుస్సేన్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు తీనేటి నర్సారెడ్డి, బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## నిరాశ్రయులైన బాధితుల దగ్గరికి అధికారులు



సిరికొండ:ఆగస్టు, 29 (ప్రజా జ్యోతి) గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలంలోని కొండూరు గ్రామంలో తీవ్ర సమస్యలను సృష్టించాయి. గ్రామంలోని 150కి పైగా ఇళ్లలోకి వర్షపు నీరు చేరి, అనేక కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఇళ్లలో నీరు నిల్వ ఉండటంతో చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు కష్టాలు పడుతున్నారు.ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇండ్లలో నీరు నిరాశరలైన బాధితుల దగ్గరికి అధికారులు వెళ్లి సిరికొండ ఎంపీడీవో కె.ఆర్ మనోహర్ రెడ్డి, తహసిల్దార్ ఆర్ రవీందర్ రావు, స్థానిక కాంగ్రెస్ నాయకులు గ్రామానికి చేరుకుని పర్యటించారు. వర్షం కారణంగా నష్టపోయిన ఇళ్లను పరిశీలించి, బాధితుల పరిస్థితిని ప్రత్యక్షంగా గమనించారు.తక్షణ సహాయంగా ప్రతి బాధిత కుటుంబానికి 25 కిలోల బియ్యం పంపిణీ చేశారు. ఈ సహాయం గ్రామ ప్రజలకు కొంత ఉపశమనాన్ని కలిగించింది.గ్రామస్థులు అధికారులకు, కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ, ఇంకా మరిన్ని సాయాన్ని అందించాలని కోరారు.

## కోతకు గురైన రోడ్డును బాగు చేసిన కాంగ్రెస్ నాయకులు



సిరికొండ: ఆగస్టు, 29 (ప్రజా జ్యోతి) : సిరికొండ మండలం చిన్న వాల్గొట్ గ్రామంలో రెండు రోజుల కురిసిన భారీ వర్షాలకు రోడ్లన్నీ తెగిపోవడంతో రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆదేశంతో చిన్న వాల్గొట్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఐకమత్యంతో వెంటనే రోడ్లకు మరమ్మత్తులు చేయడం జరిగింది. సిరికొండ నుండి చిన్న వాల్గొట్ వెళ్లే దారిలో ట్రాక్టర్ తో మట్టి పోసి చదివి చేయించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రోడ్ల గోవర్ధన్, మాజీ సర్పంచ్ సీనియర్ నాయకుడు బాడాల మైపాల్, యాత్ర లింబాద్రి, విలేజ్ కమిటీ అధ్యక్షుడు బాడాల గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెగిన రోడ్డుకు మరమ్మత్తులు చేసిన పోలీసు సిబ్బంది,గ్రామస్తులు





ఇందల్వాయి, మండల( ప్రజా జ్యోతి న్యూస్ ) ఆగస్టు, 29 ఇందల్వాయి మండల కేంద్రంలోని రెండు రోజులుగా కురిసిన భారీ వర్షానికి ఇందల్వాయి నుంచి ధర్పల్లి వెళ్లే రోడ్డు తిర్మన్ పల్లి గ్రామ శివారు దాటిన తర్వాత భారీ వర్షాలతో ఒక్కసారిగా వచ్చిన వరదల కారణంగా రోడ్డు తెగిపోయి రెండు భారీ వృక్షాలు రోడ్డుపై పడిపోగా గురువారం ఉదయం రోడ్డుకు అడ్డంగా పడిపోయిన వృక్షాలను ప్రజల సహాయంతో,జెసిబి సహాయంతో తొలగించి రాకపోకలకు అంతరాయం ఏర్పడడంతో స్థానిక ఎస్సై సందీప్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం ఇందల్వాయి పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు సహాయంతో టెంపరరీగా వాహనాలు వెళ్ళుటకు రోడ్డుకు మరమ్మత్తులు చేయడం జరిగిందని ఎస్సై సందీప్ తెలిపారు. దీంతో ప్రయాణికులు పోలీసు సిబ్బందికి గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పంటలు, ఇండ్లు చెక్ డ్యామ్‌లు పరిశీలన

సిరికొండ: ఆగస్టు, 29( ప్రజా జ్యోతి) సిరికొండ మండలంలోని గడ్కోల్ గ్రామంలో గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాల ప్రభావంతో రహదారులు, చెక్‌డ్యాం, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు దెబ్బతిన్నాయి.ఈ పరిస్థితిని పరిశీలించడానికి మండల ఎంపీడీవో మనోహర్ రెడ్డి, తహసీల్దార్ రవీందర్ రావు గ్రామాన్ని సందర్శించారు. వర్ష ధ్వంసాన్ని ప్రత్యక్షంగా గమనించి, బాధిత ప్రాంతాల పరిస్థితిపై నివేదిక సిద్ధం చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బకారం రవి, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.గ్రామ ప్రజలు త్వరితగతిన పునరుద్ధరణ పనులు చేపట్టాలని అధికారులను కోరారు.

